చౌదరిగూడ మండలం తూంపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపే లక్ష్యం

గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

షాద్‌నగర్, మే1: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త పని చేయాలని బీఆర్ఎస్ యువ నాయకుడు మురళీకృష్ణయాదవ్ పిలుపునిచ్చారు. చౌదరిగూడ మండలం తూంపల్లి, ఎల్కగూడ, వీరన్నపేట, పద్మారం గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గ్రహించాలని, అభివృద్ధి జరుగాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు గెలువాలని అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమాన్ని మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. అదేవిధంగా కొందుర్గు మండలం అయోధ్యపూర్ తండా, శ్రీరంగపూర్ గ్రామాల్లో వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఓటరు స్లిప్పుల పంపిణీ

పెద్దఅంబర్‌పేట, మే 1: మున్సిపాలిటీలో ఓటరు స్లిప్పుల పంపిణీ విస్తృతంగా సాగుతున్నది. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రతి వార్డులోనూ ఎన్నికల ఇన్‌చార్జి అధికారులు ఓటరు స్లిప్పుల పంపిణీని వేగవంతం చేశారు. స్థానిక మహిళా పొదుపు సంఘాల ప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు స్లిప్పులు అందజేస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తున్న ఎన్నికల అధికారి

అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

జోరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం

పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన పార్టీ నేతలు

షాబాద్‌లో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి తదితరులు

షాబాద్, మే 1 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బుధవారం షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ నాలుగు నెలల పాలనలో కరెంట్, నీళ్ల సమస్యలతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధిక స్థానాల్లో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింగ్‌రావు, మాజీ జడ్పీటీసీ రాజేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ వెంకట్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ సత్యం, బీఆర్ఎస్ నాయకులు శ్రీను, ఆరీఫ్, అంజయ్య, వెంకటయ్య, సురేశ్‌ముదిరాజ్, కృష్ణయ్య, రామకృష్ణ, పరుశావేది, మల్లేశ్, సయ్యద్ ఇబ్రహీం, ఇమ్రాన్, ఎండీ ముఖ్రంఖాన్, రామచందర్, హరికుమార్, సత్యం, జంగయ్య, రవి, సాయిచరణ్‌గౌడ్, హరీశ్, శ్రీశైలం, శేఖర్, వెంకటేశ్, శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్మెట, గొల్లగూడ గ్రామాల్లో..

చేవెళ్ల రూరల్ : మండల కమ్మెట, గొల్లగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శివప్రసాద్, బీఆర్ఎస్ మండల బీసీసెల్ అధ్యక్షుడు రాములు, మాజీ ఎంపీపీ మంగళి బాల్‌రాజ్, కమ్మెట, గొల్లగూడ, అంతారం మాజీ సర్పంచ్‌లు తులసిరాజు, రాంచంద్రయ్య, సులోచనాఅంజన్‌గౌడ్, సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు శేరిశివారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివనీలచింటూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్, మాజీ ఉప సర్పంచ్ స్వర్ణలతాభాస్కర్, ఇనాయత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహేశ్, నాయకులు రామాగౌడ్, ఎల్లన్న, శేరి రాజు, విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : గొల్లగూడ గ్రామంలో ఎన్నికల ప్రచారం..

కొత్తూరు : సిద్దాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కనకమామిడిలో..

మొయినాబాద్ : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా బుధవారం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కనకమామిడి, సజ్జన్‌పల్లి గ్రామాల్లో గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి ప్రచారానికి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలను ఇచ్చిందని ఆరోపించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి నర్సింహగౌడ్, ఉపాధ్యక్షుడు జయవంత్, రావూఫ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గణేశ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాణిక్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, రాజు, మాజీ ఉపసర్పంచ్ రాంరెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, కాంతారెడ్డి, రమేశ్, బాలు, నర్సింహరెడ్డి, పద్యారావు, అరవింద్ పాల్గొన్నారు.

సిద్దాపూర్‌లో ..

కొత్తూరు : మండల పరిధిలోని సిద్దాపూర్‌లో బీఆర్ఎస్ నాయుడు వడ్డె బాలయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఇంటింటికీ ప్రచారంలో కొత్తూరు మండల బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్‌యాదవ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్ శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, జనార్దన్‌రెడ్డి, జైపాల్, మహేశ్ పాల్గొన్నారు.

ఐక్యతతో హక్కులు సాధించుకుంటాం

ఘనంగా మే డే

పాల్గొన్న సీఐటీయూ, ఏఐటీయూసీ, సీపీఎం, వివిధ సంఘాల నేతలు

జెండాను ఎగురవేసి ర్యాలీలు చేపట్టిన కార్మికులు

ఇబ్రహీంపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

షాద్‌నగర్‌టౌన్, మే 1: ఐక్యతతో హక్కులు సాధించుకుందామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సీఐటీయూ పట్టణంలో ర్యాలీ నిర్వహించడంతో పాటు పలు చోట్ల జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తూ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కార్మికుల హక్కుల చట్టాలను మారుస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కార్మికులకు ఇప్పటికీ కనీస వేతనాల చట్టం, పీఎఫ్, ఈఎస్ఐ లాంటి కనీస చట్టాలకు కార్మిక వర్గం నెట్టబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న 8గంటల పని దినాన్ని, కార్మిక చట్టాలు, హక్కులను రక్షించుకోవడం కోసం కార్మిక వర్గం ఐక్యతతో ముందుకుసాగాలన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం అనేది కార్మిక వర్గానికి స్ఫూర్తినిచ్చే రోజు అని అన్నారు. కార్మికులంతా తమ హక్కుల సాధనకు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనునాయక్, ఈశ్వర్‌నాయక్, రాజు, చంద్రమౌళి, కుర్మయ్య, లక్ష్మి, సరిత, జంగయ్య, మల్లేశ్, యాదయ్య, రాజు, శ్రీను, బాబు, వెంకటేశ్, కార్మికులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ : షాద్‌నగర్ పట్టణంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఘనంగా మే డే జరుపుకొన్నారు. షాద్‌నగర్ కారు మెకానిక్స్ అసోసియేషన్ సభ్యులు, కార్మికులు ర్యాలీ నిర్వహించారు. వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఫరూఖ్‌నగర్ మండలం చింతగూడ గ్రామంలో సీపీఎం నాయకుడు శ్రీను నాయకుడు ఆధ్వర్యంలో కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. కొందుర్గు మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు జంగయ్య ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవాన్ని నిర్వహించారు. చౌదరిగూడ మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్. రాజు ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు ప్రభాకర్, కార్మికులు తిరుపతయ్యగౌడ్, శ్రీనువాసు, హర్షవర్ధన్, సునీల్, ఇర్ఫాన్, అరుణ్, సురేశ్‌గౌడ్, సుధాకర్, శివ, మురళీ, మధుగౌడ్, భవన నిర్మాణ కార్మికులు, కూలీలు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

మొయినాబాద్ : మొయినాబాద్ మండల కేంద్రంలో రైతు కూలీ పోరాట సమితి ఆధ్వర్యంలో కార్మికుల జెండాను ఆవిష్కరించారు. నాగిరెడ్డిగూడ గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఎం. ప్రభుదాస్ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో రైతు కూలీ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో రైతు కూలీ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు సత్తార్, యాదయ్య, ఆంజనేయులు, వెంకటయ్య, పాపయ్య పాల్గొన్నారు. అదే విధంగా నాగిరెడ్డిగూడ గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

యాచారం : మండలంలోని యాచారం, నందివనపర్తి, మేడిపల్లి, ధర్మన్నగూడ, తులేఖుర్దు, మాల్, గున్‌గల్, గడ్డమల్లాయగూడ, చింతపట్ల, నానక్‌నగర్, నల్లవెల్లి, మంథన్‌గౌరెల్లి, తమ్మలోనిగూడ, కుర్మిద్ద, అయ్యవారిగూడ, సింగారం, కొత్తపల్లి, మేడిపల్లి గ్రామాల్లో సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. కార్యక్రమాల్లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్, సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, నాయకులు అంజయ్య, పెద్దయ్య, బ్రహ్మయ్య, తావునాయక్, చందునాయక్, అరుణ, భాషయ్య పాల్గొన్నారు.

మంచాలలో..

మంచాల : మండలంలోని వివిధ గ్రామాల్లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ కార్మికులతో కలిసి సీఐటీయూ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పి.కృష్ణ, పాండు, జంగయ్య, శేఖర్, మాధవి, అలివేలు, సరిత, అంజయ్య, చెన్నయ్య, కృష్ణ పాల్గొన్నారు.

1104 యూనియన్ ఆధ్వర్యంలో..

ఆమనగల్లు : ఆమనగల్లు పట్టణంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో 1104 యూనియన్ కార్మికులు మేడే వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ డివిజన్ 1104 యూనియన్ సెక్రటరీ లక్ష్మీనారాయణగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ సర్కిల్ ప్రెసిడెంట్ సయ్యద్ హుస్సేన్, కందుకూర్ డివిజన్ ప్రెసిడెంట్ రమేశ్, డివిజన్ సెక్రటరీ నరేందర్‌రెడ్డి, అడిషనల్ సెక్రటరీ లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీను, ఆమనగల్లు, కడ్తాల్ ఏఈలు సీతారాములు, నరేందర్, నాయకులు భాను, ప్రకాశ్, మౌజం, జంగయ్య, రామనాథం, ప్రభుదాస్, వశ్య, విజయ్, వెంకటేశ్, అశోక్, అమ్మ, దేవిలాల్, శ్రీనివాస్, శ్రీకాంత్, రమేశ్, సాయి, రవి, కృష్ణ పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

ఆమనగల్లు మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా నాయకుడు పి.శివశంకర్ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు హంసమ్మ, యాదమ్మ, మహేందర్, ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్ పాల్గొన్నారు.

తుర్కయాంజాల్ : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కొహెడ, తొర్రూర్, మునుగనూరు, బ్రాహ్మణపల్లి, ఇంజాపూర్, కమ్మగూడ, రాగన్నగూడల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో మే డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా సీపీఎం కార్యదర్శి భాస్కర్ హాజరై మాట్లాడారు. తుర్కయాంజాల్ అంబేద్కర్ విగ్రహం నుంచి కార్మికులు, ఉద్యోగులు ర్యాలీ చేపట్టి జెండాను ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.కిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా సీపీఎం కార్యదర్శి కె.భాస్కర్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, ప్రకాశ్‌కరత్, అడ్వకేట్ కె.అరుణ్‌కుమార్, భాస్కర్, శంకర్, వెంకటకృష్ణ, శంకరయ్య, మల్యాద్రి, కృష్ణ, రవి, మధు, శారద, బీరప్ప, బాల్‌రాజ్, ఆశీర్వాదం, మాధవరెడ్డి, జాఫర్, దాసు, లక్ష్మి, జంగమ్మ, పుష్పమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు, నాయకులు శ్రీనునాయక్, ఈశ్వర్‌నాయక్, రాజు, చంద్రమౌళి, కుర్మయ్య, లక్ష్మి, సరిత, జంగయ్య, మల్లేశ్, యాదయ్య, రాజు, శ్రీను, బాబు, వెంకటేశ్, కార్మికులు పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : చేవెళ్ల మండల కేంద్రంలో జరిగిన మే డే దినోత్సవంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ పాల్గొని ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సుభాన్‌రెడ్డి, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి మక్బుల్, నాయకులు శివయ్య, సుధీర్, చంద్రయ్య, అంజయ్య, మల్లేశ్, శ్రీను, రామచందర్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో కార్మికుల ర్యాలీ..

ఇబ్రహీంపట్నం : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను పురస్కరించుకుని బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి, సీఐటీయూ నాయకులు జాంగిర్, సామెల్, జంగయ్య, స్వప్న, పురుషోత్తం, శంకర్, ముసలయ్య, ఎల్లేశ్, బుగ్గరాములు పాల్గొన్నారు.

ఎలిమినేడులో..

ఇబ్రహీంపట్నంరూరల్ : మండల పరిధిలోని ఎలిమినేడు, కప్పాడు, దండుమైలారం గ్రామాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో మే డేను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో సీఐటీయూ మండల కన్వీనర్ రాములు, కార్మిక సంఘం నాయకులు దాసు, పోచయ్య, రాములమ్మ, నర్సింహ, రాములు, స్వామి, ఆండాలు, బుచ్చమ్మ, శారద, జంగమ్మ, కవిత, సుగుణమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట : ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్‌మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్ నాయక్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని రావినారాయణరెడ్డి కాలనీతో పాటు పలుచోట్ల మే డే వేడుకలు నిర్వహించారు. బుధవారం పార్టీ జెండాలను ఎగురవేసి అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, యాదిరెడ్డి, ప్రజాసంఘాల ప్రతినిధులు పొన్నాల యాదగిరి, కేతరాజు నరసింహ, దాసరి ప్రసాద్, వేణుగోపాల్ చారి, నరసింహ, నారాయణరెడ్డి, నారాయణ, రాములు, వెంకన్న, పుల్లయ్య, ఈశ్వరయ్య, కాశీ, శ్రీకాంత్, శ్రీనివాస్, సాగర్, నిరంజన్, మహేందర్, సైదులు, నర్సింహ, రాము, శేఖర్, గణేశ్, భాస్కర్ పాల్గొన్నారు.

ఆర్కేనగర్‌లో

మున్సిపాలిటీ పరిధి ఆర్కేనగర్ సీపీఐ కార్యదర్శి బి.రాజు గౌడ్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మండల కోటేశ్వర్‌రావు, ప్రజాసంఘాల నాయకులు మల్లయ్యగౌడ్, ఉప్పలయ్య, నర్సింహ, పాపయ్య, కె.నర్సింహ, వెంకటయ్య పాల్గొన్నారు.

షాబాద్ : మండల కేంద్రంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి. జంగయ్య జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జంగయ్య, సహాయ కార్యదర్శి రఘురాం, నాయకులు రుక్మయ్య, రాములు, మధు, నారాయణ, మల్లేశ్ తదితరులున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌రెడ్డి

క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

ముఖ్య నాయకుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, మే 1 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించటం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి కోరారు. బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లతో బీఆర్ఎస్‌పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు ఎన్నికలకు ముందు ప్రజలకు అమలు కాని హామీలను చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో ఎంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని తెలిపారు. కాని, కాంగ్రెస్ వచ్చిన వెంటనే పథకాలన్నీ మాయమైపోయాయని ఆయన ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్‌రెడ్డి, నాయకులు అంజిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మల్లేశ్, వేణుగోపాల్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌నాయక్, రాజు, మహేందర్, జగన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడ్డమల్లయ్యగూడలో ..

యాచారం : భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని గడ్డమల్లయ్యగూడ గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. క్యామ మల్లేశ్ కుమార్తె ఆరోని ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట జడ్పీటీసీ జంగమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భాష, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, నాయకులు టి.మల్లేశ్, సాయి, గోపాల్, సత్యపాల్, ఖాజ, శివ, ధానయ్య, బీరప్ప, సంతోష, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్ ఉన్నారు.

ఎంపీ అభ్యర్థి మల్లేశ్ గెలుపుకోసం కృషి చేయాలి

ఇబ్రహీంపట్నంరూరల్ : భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అధ్యక్షుడు కృపేశ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో రాయపోల్ ఎంపీటీసీ శ్రీశైలం, నాయకులు బాలు, నర్సింహ, బాలరాజు, మహేందర్. అశోక్ పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులను తరిమికొట్టండి

మంచాల, మే 1 : పార్లమెంట్ ఎన్నికల్లో మతం పేరుతో ఓట్లు అడుగడానికి వస్తున్న మతోన్మాదులను ఓటు ద్వారా తరిమికొట్టాలని సీపీఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆరుట్ల, జాపాల, మంచాల తదితర గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఆరుట్లలో జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేండ్లలో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యరద్శి భాస్కర్, పార్టీ నాయకులు పగడాల యాదయ్య, కొండల్, శ్యామ్ సుందర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరుట్లలో మాట్లాడుతున్న సీపీఎం పార్టీ అభ్యర్థి ఎండీ జహంగీర్

మిద్దె సాగుపై దృష్టి సారించాలి



ఇబ్రహీంపట్నంరూరల్, మే 1 : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం బీఎస్సీ క్రాప్ ప్రొడక్షన్ విద్యార్థులు మిద్దె తోటల పద్ధతిలో మిద్దె సాగు కూరగాయలు, ఆకుకూరల విధానంపై విద్యార్థులు, మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభ మాట్లాడుతూ.. సేంద్రియ పద్ధతిలో మిద్దె పంటలను సాగుచేసి సంపూర్ణమైన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ మిద్దె సాగుపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామరాజు, వైస్‌ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, నాగోజి, శ్రీనివాస్, రామకృష్ణ తదితరులున్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

షాబాద్, మే 1: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని షాబాద్ ఎంఈవో శంకర్‌రాథోడ్ అన్నారు. షాబాద్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి చదువుకున్న అనూష ఫలితాల్లో 9.5జీపీఏ మార్కులు సాధించడంతో బుధవారం పాఠశాలలో విద్యార్థినిని సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి కృష్ణకుమారి, ఉపాధ్యాయులు ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురు మృతి

షాద్‌నగర్, మే 1: పనులు ముగించుకొని ఇంటికొస్తున్న ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మొగిలిగిద్దకు చెందిన సందీప్ (28) సొంత పనుల కోసం బైక్‌పైన షాద్‌నగర్‌కు వెళ్లాడు. పనులు ముగించుకొని అదే బైక్‌పై ఇంటికి వస్తుండగా మొగిలిగిద్ద సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొట్టడంతో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారు.

టిప్పర్ అదుపుతప్పి డ్రైవర్..

కొత్తూరు : టిప్పర్ అదుపు తప్పి బోల్తాపడడంతో డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్దాపూర్ పంచాయతీ పరిధిలోని ఆజాం క్వారీ వద్ద బుధవారం జరిగింది. కొత్తూరు ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు.. పెద్దాపూర్ తండాకు చెందిన మూడావ్ హనుమంతు (46) అదే గ్రామానికి చెందిన పాత్లావత్ రాంజీ దగ్గర టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం సిద్దాపూర్ ఆజం క్వారీ నుంచి కంకరను తరలించే క్రమంలో టిప్పర్ అదుపుతప్పి పక్కనే ఉన్న వరిపొలంలో పడడంతో డ్రైవర్ హనుమంతుకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు హనుమంతు భార్య మోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ నరసింహారావు తెలిపారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి..

షాద్‌నగర్ : రైలు ఢీకొని ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ సమీపంలో బుధవారం జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. సుమారు 55 నుంచి 60 ఏండ్ల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తిని రైలు ఢీకొనడంతో మృతి చెందాడు. మృతుడి ఒంటిపై తెల్ల రంగు బనియన్, కుడిచేతికి నల్లటి దారం ఉంది. వివరాలు తెలిసిన వారు షాద్‌నగర్ సర్కారు దవాఖానాలో సంప్రదించాలని కోరారు. మృతదేహాన్ని సర్కారు దవాఖానకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని రైల్వే హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్ తెలిపారు.

నిబంధనలు పాటిస్తూ.. ఎన్నికల ప్రచారం

మొయినాబాద్, మే 1 : ఎన్నికల నిబంధనలను పాటిస్తూ.. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ప్రశాంతంగా ప్రచారం నిర్వహించాలని ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఎన్నికల కమిషన్‌లో గుర్తింపు పొందిన వివిధ పార్టీల అధ్యక్షుడు, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి యజమాని అనుమతి లేకుండా పోస్టర్లు వేయరాదన్నారు. అలాగే ప్రభుత్వ ఆస్తులు, ప్రార్థన మందిరాలు, పాఠశాలలకు సంబంధించిన వాటిపై పోస్టర్లు వేస్తే కోడ్ ఉల్లంఘన కింద కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింహగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాణెయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వివిధ పార్టీల నేతలతో సమావేశమైన సీఐ పవన్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన బీఎస్పీ నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్, మే 1 : మండల పరిధిలోని పలువురు బీఎస్పీ నాయకులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్‌గౌడ్, అరుణ్‌కుమార్ గౌడ్, హేమ, సంతోష, శివశంకర్, మనోహర, ద్రేవరాజ్, శివరామకృష్ణగౌడ్, రాజేశ్, బలరాం, మనోహర్ యాదవ్, ఐలయ్యయాదవ్, మల్లేష్, బాలరాజ్, మధు, మైసయ్య, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.